# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :136 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది:శుక్రవారం 01-08-2025 | పేజీలు:4 వెల: 2.00


## రోడ్డు ప్రమాదంలో కన్నుమూసిన టాలీవుడ్ విలన్..

హైదరాబాద్, తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. విలన్ గ్యాంగ్‌లో పాత్రలు పోషిస్తూ ప్రేక్షకుల మనసుల్లో గుర్తింపు పొందిన నటుడు బోరబండ భాను రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఆయన అనేక చిత్రాల్లో ప్రతినాయకుడి బృందంలో కనిపిస్తూ తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నారు. ఓ మిత్రుడి ఆహ్వానంతో భాను గండికోట వెళ్లారు. అక్కడ స్నేహితులతో కలిసి సంతోషంగా పార్టీ చేసుకున్నారు. తిరుగు ప్రయాణంలో ఆయన ప్రయాణిస్తున్న కారు బొత్కూర్ సమీపంలో ప్రమాదానికి గురయ్యింది.ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే భాను మృతి చెందారు. ఘటనకి ముందు కొన్ని గంటలకే, భాను "గండిపేట వచ్చా%ా% ఫుల్ ఎంజాయ్ చేస్తున్నా" అంటూ ఫ్రెండ్స్‌తో సరదాగా గడిపిన వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. భాను ఆకస్మిక మరణం తెలుగు సినిమా ఇండస్ట్రీలో విషాదాన్ని నింపింది. ప్రత్యేకించి విలన్ పాత్రల్లో కనిపించే పలువురు నటులు ఆయన మరణంపై తీవ్ర సంతాపం ప్రకటించారు. "భాను ఎంత నవ్వుతూ ఉండేవాడో అంతే హాస్యం ప్రేమించేవాడుఈ వార్తను జీర్ణించుకోవడం చాలా కష్టం" అని ఆయన సహచర

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోండి..




న్యూఢిల్లీ: పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల గురించి సుప్రీంకోర్టు (సుప్రీం కోర్ట్) కీలక తీర్పు వెలువరించింది. పార్టీ మారిన మూడు నెలల్లో తెలంగాణ శాసన సభ స్పీకర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. తీర్పు వచ్చిన తర్వాత మూడు నెలలకు మించకుండా నిర్ణయం స్పష్టం చేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించిన దేశ అత్యున్నత న్యాయస్థానం ఏండ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లు పెండింగ్‌లో ఉంచడం సరికాదని. న్యాయస్థానమే అర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌ప్రజలనం అత్యున్నత ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ వ్యవహారంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. పార్టీ మారుతున్న ఎమ్మెల్యేల పట్ల పార్లమెంటే చట్టం తీసుకురావాలని అభిప్రాయపడింది.2023 నవంబర్‌లో తెలంగాణ శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కారు గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు.. ఆ తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా కప్పుకొన్న దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికపూడి గాంధీ, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, ప్రకాశ్‌గౌడ్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కేపీ వివేకానందగౌడ్, పాడి కౌశిక్‌రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌తోపాటు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రిట్ పిటిషన్లు వేశారు. దాఖలు చేసిన విషయం.ఇప్పటికే ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశానికి సంబంధించి స్పీకర్‌కు కోర్టులు సూచనలు చేయడం, చర్యలు తీసుకోవడానికి నిర్దేశిత కాలపరిమితి విధించే అంశంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకోవచ్చా? తెలంగాణ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ న్యాయవాదుల వాదనలను అన్న అంశంపై సుప్రీంకోర్టు.. విన్నది. మూడు రోజులపాటు వరుసగా వాదనలు నడిచాయి. తుది తీర్పును రిజర్వు చేస్తున్నట్టు సుప్రీంకోర్టు ఏప్రిల్ 3న ప్రకటించింది. రెండు రాజ్యాంగ వ్యవస్థలకు సంబంధించిన అంశంగా సుదీర్ఘ వాదనలను విన్న దేశంలో' గవాయ్ ధర్మాసనం.. మూడు నెలల్లో చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు సూచించూ తీర్పును వెలురించింది. దీనితో అక్టోబర్ 31వ తేదీలోపు ఫిరాయింప పిటీషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## మోడీ సర్కార్‌కు అమెరికా షాక్.. భారత చమురు కంపెనీలపై ఆంక్షలు

న్యూఢిల్లీ, భారత్‌పై అగ్రరాజ్యం అమెరికా 25 శాతం టారీఫ్స్ విధించిన వేళ మరో కీలక పరిణామం జరిగింది. ఇండియాకు చెందిన చమురు కంపెనీలపై ట్రంప్ సర్కార్ ఆంక్షలు విధించింది.ఇరాన్ నుంచి పెట్రోలియం ఉత్పత్తులను కొనుగోలు, మార్కెటింగ్ చేస్తున్నారు అనే అభియోగాలపై ప్రపంచ వ్యాప్తంగా 20 సంస్థలపై వైట్ హౌస్ చర్యలు తీసుకుంది. ఇందులో భారత్‌కు చెందిన 6 కంపెనీలు ఉన్నాయి. ఈ మేరకు యూఎస్ విదేశాంగ శాఖ తాజాగా ప్రకటన రిలీజ్ చేసింది. చమురు విక్రయాలతో నిధులు సమకూర్చుకొని మిడిల్ ఈస్ట్ లో సంఘర్షణలు, అస్థిరతకు ఇరాన్ ఆజ్యం పోస్తుంది. సొంత దేశ ప్రజలతో పాటు, ప్రపంచాన్ని అణచివేసేందుకు ఉగ్ర మూతాలకు ఆర్థికంగా సపోర్టు ఇస్తుంది. అందుకే టెహ్రాన్‌పై ఆర్థిక ఒత్తిడి తీసుకొచ్చేందుకు అమెరికా కఠిన చర్యలు విధిస్తుంది. ఇరాన్ నుంచి పెట్రోలియం, పెట్రోకెమికల్ ఉత్పత్తుల వాణిజ్యంలో భాగస్వాములైన 20 కంపెనీలపై ఆంక్షలు అమలు చేస్తున్నామని అగ్రరాజ్యం ప్రకటన విడుదల చేసింది.అయితే, భారత్‌తో పాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, తుర్కియే, ఇండోనేషియా దేశాలకు చెందిన కంపెనీల పైనా ఈ ఆంక్షలు అమలు చేస్తున్నట్లు అగ్రరాజ్యం అమెరికా తెలిపింది. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు ఇరాన్ చమురు, పెట్రోకెమికల్ ఉత్పత్తులను కొనుగోలు చేయాలనుకునే వారు తమ ఆంక్షల ముప్పును ఎదుర్కోవాల్సి ఉంటుంది అని స్పష్టం చేశారు. అంతేగాక, అగ్రరాజ్యంతో వాణిజ్యం చేసేందుకు అర్హత కోల్పోతారని అమెరికా హెచ్చరించింది.

ఆంక్షలు విధించిన భారత కంపెనీలు ఇవే..

- కాంచన్ పాలిమర్స్: 2024 ఫిబ్రవరి నుంచి జులై మధ్య 1.3 మిలియన్ డాలర్ల విలువైన ఇరాన్ పాలిథీన్, పెట్రోకెమికల్ ఉత్పత్తులను %ఖాజు% మధ్యవర్తిత్వ కంపెనీ నుంచి కొనుగోలు, దిగుమతి చేసుకున్నట్లు అగ్రరాజ్యం అమెరికా ఆరోపలు చేసింది.
- ఆల్‌కెమికల్ సొల్యూషన్స్: 2024 జనవరి నుంచి డిసెంబర్ వరకు ఇరాన్ నుంచి 84 మిలియన్ డాలర్ల విలువైన పెట్రోకెమికల్ ఉత్పత్తులను పెట్రోకెమికల్




ట్రేడింగ్ కంపెనీ దిగుమతి చేసుకునట్లు అమెరికా పేర్కొంది.

- రమణిక్‌లాల్ ఎస్ గోసాలియా అండ్ కంపెనీ: 2024 జనవరి నుంచి 2025 జనవరి వరకు 22 మిలియన్ డాలర్ల విలువైన మిథనాల్, టోల్యూన్, పెట్రోకెమికల్ ఉత్పత్తులను బైయింగ్, ఇంపోర్ట్ చేసుకున్నట్లు యూఎస్ తెలిపింది.
- జుపిటర్ డై కెమ్ ప్రైవేట్ లిమిటెడ్: 2024-25లో 49 మిలియన్ డాలర్లకు పైగా విలువైన ఇరాన్ ఉత్పత్తులను ఇంపోర్టు చేసినట్లు అమెరికా తమ అభియోగాల్లో వెల్లడించింది.
-గ్లోబల్ ఇండస్ట్రియల్ కెమికల్స్ లిమిటెడ్: గతేడాది కాలంలో 51 మిలియన్ డాలర్ల విలువైన పెట్రోకెమికల్స్‌ను టెహ్రాన్ నుంచి కొన్నట్లు అగ్రరాజ్యం ఆరోపించింది.
-పర్సిస్టెంట్ పెట్రోకెమ్ ప్రైవేట్ లిమిటెడ్: గతేడాది 14 మిలియన్ డాలర్ల విలువైన మిథనాల్‌తో సహా ఇరాన్ పెట్రో కెమికల్స్‌ను కొనుగోలు చేసినట్లు యూఎస్ ఆరోపణలు చేసింది. అయితే, ఈ కంపెనీలు అన్నీ ఉద్దేశపూర్వకంగానే టెహ్రాన్ తో వాణిజ్యంలో భాగస్వాములు అయ్యాయని అమెరికా చెప్పుకొచ్చింది. కాగా, ఈ ఆంక్షలు విధింపుతో ఇప్పుడు ఆయా కంపెనీలు, వ్యక్తులకు యూఎస్ లో ఆస్తులు ఉంటే వాటిని ఫ్రీజ్ చేయనున్నారు.

## హైకోర్టులో నలుగురు కొత్త జడ్జిల ప్రమాణస్వీకారం..



హైదరాబాద్: హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు (హైకోర్టు న్యాయమూర్తులు) ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేశారు. న్యాయ మూర్తులు, న్యాయమూర్తులు, న్యాయమూర్తులు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. దీనితో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 28న ఆమోదముద్రవేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.

వాకిటి రామకృష్ణారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగులో 1970 సెప్టెంబరు 14న జన్మించారు. బీకాం, ఎల్ఎల్‌బీ పూర్తిచేసిన ఆయన 1997లో న్యాయవాది ఉమ్మడి ఏపీ బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది ఎ.అనంతారెడ్డి ఆఫీస్‌లో జూనియర్ ప్రాక్టీస్. 2005 నుంచి సొంతంగా ప్రాక్టీసు చేస్తున్నారు. ఉమ్మడి ఏపీ హైకోర్టు, ఆ తర్వాత తెలంగాణ, ఏపీ హైకోర్టులు, సిటీసివిల్, రంగారెడ్డి, సికింద్రాబాద్ కోర్టుల్లో వకాలత్ చేశారు. ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తరఫు న్యాయవాదిగా కొనసాగుతోంది.

గౌస్ మీరా మొహియుద్దీన్

హైదరాబాద్‌లోని బాలానగర్‌కు చెందిన గౌస్ మీరా మొహియుద్దీన్ 1969లో జన్మించారు. 1993లో ఉమ్మడి ఏపీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ స్టాండింగ్‌గా కొనసాగుతున్నారు.

సుద్దాల చలపతిరావు

జనగామకు చెందిన సుద్దాల చలపతిరావు 1971 జూన్ 25న జన్మించారు. ఉమ్మడి బార్ కౌన్సిల్‌లో 1998లో న్యాయవాదిగా నమోదు చేసుకున్న ఆయన.. 2004 వరకు న్యాయవాది వై.రామారావు ఛాంబర్స్‌లో జూనియర్‌గా పనిచేశారు. హైకోర్టు, రంగారెడ్డి, సిటీ సివిల్ కోర్టుల్లో ప్రాక్టీస్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ సహా పలు సంస్థలకు స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు.

గాడి ప్రవీణ్‌కుమార్

1971లో నిజామాబాద్ జిల్లా భీంగల్‌లో జన్మించిన గాడి ప్రవీణ్ కుమార్.. కాకతీయ వర్సిటీ నుంచి లా డిగ్రీ, ఓయూ నుంచి ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 1998లో ఉమ్మడి ఏపీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వంలోని రక్షణ,హెూం, కార్మిక, ఉపాధి శాఖలకు ప్రాధాన్యతనిచ్చింది.ఈడీ, ఇండియా మింట్, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ వంటి అనేక ప్రభుత్వ సంస్థలు ప్రముఖ సంస్థ కలిగి ప్రస్తుతం డిప్యూటీ సొలిసిటర్ కేంద్ర జనరల్‌గా చేస్తున్నారు.

### హౌజింగ్ బోర్డులో భూములు బంగారమే

హైదరాబాద్,హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ మరోమారు వార్తల్లోకి ఎక్కింది. గతంలో ఇక్కడ ఏకంగా రెండు లక్షల వరకు గజం వేలంలో అమ్ముడయ్యింది. తాజాగా ఓపెన్ ప్లాట్ల ధర రికార్డు సృష్టించింది. కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్‌లోని వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎకరా స్థలాన్ని రూ.65.34 కోట్లకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధులు ఆన్‌లైన్ వేలం ద్వారా కొనుగోలు చేశారు. హౌసింగ్ బోర్డు అధికారులు బుధవారం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 11 బిడ్లు దాఖలయ్యాయి. నలుగురు బిడ్డర్లు వేలం ప్రక్రియలో పాల్గొన్నారని హౌసింగ్ బోర్డు వైస్‌ఛైర్మన్

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. రాష్ట్రంలో మరో డిస్కం ఏర్పాటు!

హైదరాబాద్,ఇంధనశాఖపై సమీక్షలో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విద్యుత్ శాఖ ప్రక్షాళన కోసం సంస్కరణలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్‌తో పాటు కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.తెలంగాణలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. విద్యుత్ విభాగం ప్రక్షాళనకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ ఉండగా.. మరో డిస్కం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని.. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంధన శాఖపై జూబ్లీహిల్స్ సీఎం నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి, ప్రభుత్వ విద్యా సంస్థలకు, గృహజ్యోతి పథకానికి ఇచ్చే 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలని.. దీనికి రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని సీఎం తెలిపారు.కొత్త డిస్కం ఏర్పాటు వల్ల ఇప్పుడున్న విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరు మెరుగుపడి.. జాతీయ స్థాయిలో రేటింగ్ పెరుగుతుందన్నారు. డిస్కంల పునర్వ్యవస్థీకరణతో పాటు విద్యుత్ సంస్థలపై ఇప్పుడున్న అప్పులభారం తగ్గించాలని సూచించారు. అప్పులపై పది శాతం వరకు వడ్డీలు చెల్లిస్తూ డిస్కంలు డీలా పడ్డాయని తెలిపారు. తక్కువ వడ్డీలు ఉండేలా రుణాలను రీస్ట్రక్చర్ చేసుకునేలా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుత్ సంస్థల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని



అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు సీఎం. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం అనువైన భవనాలను గుర్తించే బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటుకు జిల్లాల వారీగా కలెక్టర్లు అనువైన భవనాలను యుద్ధప్రాతిపదికన గుర్తించాలని చెప్పారు సీఎం. దీని కోసం ఆర్అండ్‌బీ శాఖతో సమన్వయం చేసుకుని రాష్ట్ర సచివాలయానికి సౌర విద్యుత్ అందించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండాకాలంలో సచివాలయంలో వాహనాల పార్కింగ్ ఇబ్బందిగా మారిన నేపథ్యంలో వాహనాల పార్కింగ్‌నకు అనువుగా సోలార్ రూఫ్‌టాప్ షెడ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందిర సోలార్ గిరి జల వికాసం పథకం రాష్ట్రంలోని అన్ని గిరిజన, ఆదివాసీ తండాలు, ఏజెన్సీ ఏరియాల్లో అమలు చేయాలని నిర్దేశించారు. వచ్చే మూడేళ్లలో 2 లక్షల 10 వేల మంది ఎస్టీ రైతులకు ఈ పథకం వర్తింపజేయాలని, 6 లక్షల ఎకరాలకు సౌర విద్యుత్ పంపుసెట్లను అందించి లక్ష్యాన్ని చేరుకోవాలన్న సూచించారు.

## బీజేపీ మౌనం...తెలంగాణకు తీరని ద్రోహం



హైదరాబాద్, బనకచర్ల ప్రాజెక్టుపై తాము ముందుకు వెళ్లడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలకు రాష్ట్రంలోని బీజేపీ నేతల మౌనమే బలాన్ని చేకూరుస్తున్నది. బీజేపీకి గత ఎంపీ ఎన్నికల్లో 8 స్థానాలను కట్టబెట్టినా తెలంగాణకు ఒరిగిందేమీ లేదని ప్రజల్లో ఇప్పటికే చర్చకొనసాగుతున్నది. ప్రస్తుతం బనకచర్ల అంశంపైనా బీజేపీ అనుసరిస్తున్న తీరు మరింత అగ్గిరాజేస్తున్నది. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీల తీరుపై తెలంగాణ సమాజంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బనకచర్లపై ఏపీ సీఎం చంద్రబాబు ప్రతిపాదనలు పంపడం, అంతేవేగంగా ఢిల్లీ బీజేపీ పెద్దలు ప్రాజెక్టుపై ఉరుకులు పరుగులు పెట్టడం, మరోవైపు తెలంగాణ గల్లీ బీజేపీ నేతలు నోరెత్తకపోవడంపై తెలంగాణ సాగునీటి రంగ నిపుణుల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నది.రెండు రాష్ట్రాలను సమదృష్టితో చూడాల్సిన కేంద్రం ఏకపక్షంగా వ్యవహరించడమేమిటని తెలంగాణ మేధావులు నిలదీస్తున్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలను శాసించి నోరుమెదపకుండా చేస్తున్నదని మండిపడుతున్నారు. ప్రాజెక్టును వ్యతిరేకించిన కేంద్ర జల్‌శక్తిశాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరామ్‌ను సైతం నోరుమూయించిందని వివరిస్తున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా పంపి కట్టిపడేసిందని చెప్తున్నారు. ప్రాజెక్టుపై ఢిల్లీ బీజేపీ ఏకంగా ఆదేశాలు జారీ చేయడం, తెలంగాణ గల్లీ బీజేపీ ఎంపీలు గీత దాటకుండా మౌనం దాల్చడంపై మేధావులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రాజకీయాలు తప్ప తెలంగాణ ప్రయోజనాలు పట్టవా? అని నిలదీస్తున్నారు.

కేంద్రానికి లేఖలు రాయాలె..

కాంగ్రెస్, బీజేపీ నుంచి చెరో 8మంది ఎంపీలు ఉన్నారని, ఇకనైనా బనకచర్ల ప్రాజెక్టును ఆపాలని కోరుతూ ఇరుపార్టీల ఎంపీలంతా కేంద్రానికి స్వయంగా లేఖలు రాయాలని తెలంగాణ నీటిరంగ నిపుణులు, మేధావులు, ఇంజినీర్లు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఆ పార్టీలకు గుణపాఠం తప్పదని హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రయోజనాలతో ఆటలాడితే ఆ రెండు పార్టీలకు మళ్లీ గుండుసున్నాలు ఖాయమని హెచ్చరిస్తున్నారు.

## జూబ్లీ హిల్స్ పోరు : బీజేపీ సింగిల్...టీడీపీ మింగిల్ ?

హైదరాబాద్,తెలంగాణాలో రాజకీయ సన్నివేశం ఇప్పట్లో మారే అవకాశం కనిపించడం లేదు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగా ఉందో అదే పరిస్థితి కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అప్పట్లో అధికార బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేసింది. కాంగ్రెస్ సీపీఐతో పొత్తు పెట్టుకుని బరిలోకి దిగింది. బీజేపీ జనసేనతో కలసి పోటీ చేసింది. తెలుగుదేశం పోటీకి దూరంగా ఉంది. మీ ముక్కోణం పోరులో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది.

మళ్ళీ అదే సీన్ రిపీట్ :

దాదాపు రెండేళ్ళ తరువాత జూబ్లీ హిల్స్ ఉప పోరుతో రాజకీయ సన్నివేశం అలాగే ఉండేలా కనిపిస్తోంది. కాంగ్రెస్ అధికారంలో ఉంది. దాంతో అనేక అడ్వాంటేజెస్ ఆ పార్టీకి ఉంటాయి. బీఆర్ఎస్ అయితే పార్లమెంట్ లో పోగొట్టుకున దానిని అసెంబ్లీ ఉప పోరుతో దక్కించుకోవాలని చూస్తోంది. పైగా సిట్టింగ్ సీటు కూడా దాంతో పట్టుదలగా పోరాడే ప్రయత్నం చేస్తోంది. ఇక బీజేపీ అయితే జనసేనను సైతం పక్కన పెట్టి ఈసారి సింగిల్ గానే పోటీకి దిగాలని నిర్ణయించింది.

టీడీపీ మాటేంటి :

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుంది అని ఆ పార్టీ తెలంగాణా అధ్యక్షుడు రామచంద్రరావు ఇప్పటికే ప్రకటించారు. స్థానిక ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికల దాకా టీడీపీతో పొత్తులు ఉండవని కూడా తేల్చేశారు. అయితే జూబ్లీహిల్స్ విషయంలో టీడీపీ సంగతేంటి అన్న చర్చ నడుస్తోంది నిజం చెప్పాలీ అంటే ఇక్కడ టీడీపీకి బలం బాగానే ఉంది. ఆ పార్టీ 2014లో పోటీ చేస్తే 50 వేల పై దాటి ఓట్లు వచ్చాయి. 2018లో పొత్తులో భాగంగా కాంగ్రెస్ కి ఇక్కడ మద్దతు ఇచ్చింది. దాంతో టీడీపీ పోటీకి దిగకపోతే ఓట్లు ఏ వైపు అన్న చర్చ వస్తోంది.

కమలం బలం పెరిగిందా :

మరో వైపు చూస్తే 2023లో జరిగిన ఎన్నికల్లో పాతిక వేల పై చిలుకు ఓట్లను బీజేపీ సాధించింది. ఆ పార్టీ మూడవ స్థానంలో ఉంది. సహజంగా అర్బన్ లో బీజేపీకి బలం ఉంటుంది అయితే జూబ్లీ హిల్స్ లో మాత్రం బీజేపీతో పాటుగా టీడీపీకి బలం ఉంది. ఆ పార్టీతో పొత్తు ఉంటే కనుక బీజేపీకి అది కలసి వస్తుందని అంటున్నారు. అయితే టీడీపీని ఆంధ్రా పార్టీగా బీఆర్ఎస్ ఇప్పటికే చెబుతోంది. బీజేపీ కనుక పొత్తు పెట్టుకుంటే అది బీఆర్ఎస్ కే భారీ రాజకీయ లాభాన్ని కలుగచేస్తుంది అని అంటున్నారు. దాంతో బీజేపీ దూరంగా ఉంటోంది



అని చెబుతున్నారు.

అంతర్గతంగా సర్దుబాటు :

అయితే టీడీపీ పోటీలో లేకపోయినా అంతర్గతంగా బీజేపీకి ఓటు సాయం చేయవచ్చు అన్న మాట వినిపిస్తోంది. ఎందుకంటే ఎన్డీయేగా ఏపీలో కేంద్రంలో బీజేపీ టీడీపీ కలసి ఉన్నాయి. దాంతో బహిరంగంగా పొత్తులు లేకపోయినా ఒక విధంగా అండర్ స్టాండింగ్ అయితే ఉండవచ్చు అని అంటున్నారు. అలా బీఆర్ఎస్ నుంచి విమర్శలు తప్పించుకోవడంతో పాటు తన ఎత్తుగడలను అమలు చేసి జూబ్లీ హిల్స్ లో పాగా వేయాలని బీజేపీ చూస్తోంది అని అంటున్నారు.

సైకిల్ ఓట్లు చీలిపోతాయా :

అయితే పొత్తు అన్నది బాహాటంగా ఉంటే ఆ తీరే వేరు. అలా కాకుండా అంతర్గతంగా సర్దుబాటు అంటే మాత్రం సాలిడ్ గా ఓట్లు పడే సీన్ ఉండదని అంటున్నారు. ఇక చూస్తే 2014లో టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపీనాథ్ 2018లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలిచారు. 2023లో ఆయన మరోసారి గెలిచారు. దాంతో టీడీపీ ఓట్లు బీఆర్ స్ కి షిఫ్ట్ అయిపోయాయని అంటున్నారు.అంతే కాదు 2018, 2023లలో టీడీపీ ఇక్కడ నుంచి పోటీ చేయలేదని దాంతో ఆ పార్టీ ఓటింగ్ కాంగ్రెస్ బీఆర్ఎస్ బీజేపీగా చీలిపోతుందని అంటున్నారు. ఏది ఏమైనా బీజేపీ సింగిల్ గా పోటీ చేస్తోంది. టీడీపీ సాయం ఎంత అన్నది చూడాల్సి ఉంది. మరో వైపు బీజేపీ ఎంత పుంజుకుంటే ఆ మేరకు బీఆర్ఎస్ నష్టపోయి కాంగ్రెస్ గెలుస్తుంది అన్న లెక్కలు కూడా ఉన్నాయని చెబుతున్నారు.

## సంపాదకీయం

శుక్రవారం 01-08-2025

# ప్రజాస్వామ్యం అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్ధమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్ధతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

# తెలంగాణలో బీసీ పాలిటిక్స్! ఎవరి వ్యూహాలు వారివే!

హైదరాబాద్, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపైనే రాజకీయాలు నడుస్తున్నాయి. ప్రధాన పార్టీలు ఈ అంశంలో పైచేయి సాధించేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నాయి. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీలను తమ వైపు తిప్పుకోగలిగితే రాజకీయంగా మేలు పొందవచ్చనేది పార్టీల ఎత్తుగడగా కనిపిస్తోంది. రిజర్వేషన్లకు అంతా సానుకూలమే అని పైకి చెబుతున్నా రాజకీయ లాభం కోసం వ్యూహాలు పన్నుతున్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ అంశంలో చాంపియన్లు కావాలనే భావన పొలిటికల్ పార్టీల్లో ఉందనే వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి. రాజకీయ ఎత్తుగడల కోసం ఈ అంశం అస్త్రంగా మారకుండా సమస్య పరిష్కారం కోసం పార్టీలు ప్రయత్నించాలని బీసీ సంఘాలు కోరుతున్నాయి.

బీసీ నినాదం ఎత్తుకున్న కాంగ్రెస్

2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో నిర్వహించిన సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. ఇందులో కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు వంటి హామీలు ఇచ్చింది. ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం అప్పగించారు. ఇచ్చిన హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన పూర్తి చేసింది. కులాలవారీగా లెక్కలను అసెంబ్లీ ముందు పెట్టారు. ఈ సంఖ్యకు అనుగుణంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రెండు వేర్వేరు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించారు. ఇవి రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి సమయం పట్టే అవకాశం ఉన్నందున స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లకు ముసాయిదా ఆర్డినెన్స్ తెచ్చారు. దీనిపై గవర్నర్ లీగల్ ఒపీనియన్ తీసుకుని కేంద్ర హోం శాఖకు పంపారు. మరోవైపు కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. ఇందులో భాగంగా తమ పార్టీ ఎంపీలకు, నేతలకు కుల గణనపై ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది.

కుల గణనకు కేంద్రం అంగీకారం

దేశవ్యాప్తంగా కూడా బీసీలే అధిక సంఖ్యలో ఉంటారు. ఈ నేపథ్యంలో తన రాజకీయ అవసరాల కోసం బీజేపీ సైతం కుల గణనకు మొగ్గు చూపింది. కాంగ్రెస్ ఇది తన విజయంగా చెప్పుకొంటూ వస్తున్నది. ఇప్పుడు బీసీలకు రిజర్వేషన్లపై బిల్లులు ఆమోదించిన కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై కేంద్రాన్ని ఒత్తిడి చేసేందుకు ఆగస్ట్ మొదటివారంలో నేరుగా రాష్ట్రపతిని కలవాలని నిర్ణయించింది. ప్లాన్ బీ అమల్లో భాగంగా.. ఒక వేళ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ ఇవ్వని పక్షంలో ఢిల్లీలోనే ఆందోళనకు దిగే ఆలోచనలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

మైలేజ్ ఎవరికన్నదే పాయింట్!

బీసీల పట్ల అందరికీ ప్రేమే ఉంది. కానీ.. ఎవరి వల్ల బీసీ రిజర్వేషన్లు వచ్చాయనేది పొలిటికల్ పాయింట్ అవుతుంది. ఇక్కడే అన్ని పార్టీలూ తమ వ్యూహాలు రచిస్తున్నాయి. తాము ఆమోదించిన బిల్లులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ కోరుతున్నది. తద్వారా బీసీలకు రిజర్వేషన్ సాధించిన పార్టీగా ప్రమోట్ చేసుకునే అవకాశం కాంగ్రెస్‌కు దక్కుతుంది. ఒకవేళ అడ్డు తగిలినా.. బీజేపీ బూచిని చూపించి.. కేంద్రం వల్లే బిల్లులు ఆమోదం పొందలేదని పొలిటికల్ మైలేజీ పొందేందుకు కూడా కాంగ్రెస్‌కు అవకాశం ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

అడ్డుపుల్లేసిన బీజేపీ

బీసీ రిజర్వేషన్లకు బీజేపీ బాహాటంగానే తన వ్యతిరేకతను ప్రకటించింది. కుల సర్వేలో రాష్ట్రంలో బీసీ జనాభా 56.33 శాతంగా ఉన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇందులో 10 శాతం ముస్లిం వర్గాలను కలిపారు. ఈ పదిశాతం తీసేస్తే బీసీ జనాభా 46 శాతం. బీసీల్లో ముస్లింలను ఎలా కలుపుతారనేది బీజేపీ ప్రశ్న. ముస్లింలు లేకుండా బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయమై ముందుకు రావాలని అంటున్నది. దీన్ని ఆధారం చేసుకుని బీసీ రిజర్వేషన్ బిల్లులకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించే అవకాశాలు లేవనే



సంకేతాలు ఇస్తున్నది. ముస్లింలతో కలిపి 42 శాతం రిజర్వేషన్లంటే తాము సహకరించబోమని కేంద్ర మంత్రి బండి సంజయ్, ఆ పార్టీ నేతలు ప్రకటించారు. 1990లో మండల్ కమిషన్ నివేదిక సమయంలో ఇదే తరహా రాజకీయాన్ని బీజేపీ చేసిందని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించడం మండల్ కమిషన్ నివేదిక ఉద్దేశం. దీనికి అనుకూలమని చెబుతూనే.. మరోవైపు దాని ఆధారంగా హిందూ సమీకరణలను బీజేపీ పెంచి పోషించింది. అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం అద్వానీ రథ యాత్ర కూడా దీనిలో భాగమేనని చెబుతారు. ఇప్పుడు కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సానుకూలమని బీజేపీ చెబుతోంది. కానీ.. ముస్లింల అంశాన్ని తెరమీదికి తెచ్చింది. పైకి ముస్లింలను బూచిగా చూపుతున్నప్పటికీ అంతర్గతంగా రాజకీయ కారణాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. భవిష్యత్తులో తెలంగాణలో అధికారంలోకి రావాలనేది కమలం పార్టీ టార్గెట్. ఇప్పుడు రేవంత్ సర్కార్ తెచ్చిన 42 శాతం రిజర్వేషన్లకు కేంద్రం సహకరిస్తే.. ఆ క్రెడిట్ బీజేపీ కంటే.. క్షేత్రస్థాయిలో రిజర్వేషన్లు తీసుకొచ్చిన కాంగ్రెస్‌కే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇది కూడా ఈ బిల్లులపై బీజేపీ పేచీలు పెట్టడానికి కారణంగా భావిస్తున్నారు.

బీఆర్ఎస్ ఏమంటోంది?

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ పట్టుబడుతోంది. అయితే కాంగ్రెస్ తీరుపై ఆ పార్టీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. న్యాయపరమైన ఇబ్బందులు, టెక్నికల్ అంశాలు ఉన్నాయని తెలిసి కూడా రిజర్వేషన్లు అమలు చేస్తామని ముందుకు వచ్చిన కాంగ్రెస్.. అది అమలు కానిపక్షంలో ఆ నెపాన్ని ఇతర పార్టీలపైకి నెట్టే ప్రయత్నాల్లో ఉందని ఆరోపిస్తున్నది. కేంద్రంలో ఒక పార్టీ, రాష్ట్రంలో మరో పార్టీ అధికారంలో ఉన్న తరుణంలో రాజకీయ ఆమోదంతోనే బిల్లులు పాస్ అవుతాయని బీఆరెస్ నేతలు చెబుతున్నారు. కనుక ఈ బిల్లులు ఆమోదం పొందకపోతే ఆ తప్పు కాంగ్రెస్‌దే అవుతుందని అంటున్నారు.బీసీల రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బీఆర్ఎస్ కంటే ఒక అడుగు ముందే ఉన్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహం, బీసీ సమస్యలను తీసుకొని ఆమె పోరాటం చేశారు. కవిత పోరాటాలు రాజకీయంగా బీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టాయి. బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తేవాలన్న ప్రభుత్వ ప్రయత్నాలను ఆమె సమర్థించారు. మరోవైపు బీఆరెస్ మాత్రం ఇందులో సాంకేతిక అంశాలు ఉన్నాయంటూ మెలిక పెడుతున్నది. బీసీ రిజర్వేషన్ల విషయంలో తన దారిలోకే బీఆర్ఎస్ రావాల్సి వస్తుందని కవిత ఇటీవల ఓ సందర్భంలో చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు కారణమయ్యాయి. రిజర్వేషన్ల అంశంలో రాష్ట్రపతిని కలిసేందుకు ఆగస్ట్ 5, 6, 7 తేదీల్లో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, బీసీ సంఘాల ప్రతినిధులు ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీఆరెస్ కూడా విడిగా రాష్ట్రపతిని కలిసే ఉద్దేశంలో ఉన్నది. వచ్చే నెలలో కరీంనగర్ లో బీసీ సభ కూడా నిర్వహించనున్నారు. అన్ని జిల్లాల్లో బీసీ సభలు నిర్వహించాలని కారు పార్టీ డిసైడ్ చేసింది.

# బీహార్ ఎన్నికల సాగు 'పికె' వల్ల అయ్యేనా?



పాట్నా:'చెప్పడంతో సరిపోదు రొప్పడం రావాల'ని తెలంగాణ సామెత! గట్టుమీద కూర్చొని, 'అలా కాదు ఇలా%ొ%' అని చెప్పడం ఎవరికైనా వచ్చేదే, మట్టిలోకి దిగి గుంటుక రొప్పడం వస్తేనే వ్యవసాయం ముందుకు సాగుతుందని సామెత అర్థం. ఇతర పార్టీలను వేదిక చేసుకొని, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పికె) ఇన్నాళ్లు పన్నిన వ్యూహ రచనలు, వాటిని అమలు చేయించడం, వైఫల్యాల్ని వదిలేసి సత్ఫలితాల్ని భుజాలకెత్తుకోవడం వేరు! సొంత పార్టీని ఎన్నికల సమరంలో నడుపుతూ, ప్రజామద్దతుతో స్వయంగా ఫలితాలు సాధించాల్సిన ప్రస్తుత పరిస్థితి వేరు! బీహార్ రాజకీయ తెరమీద కొత్త అంశాల్ని లేవనెత్తి, చర్చకు పెట్టి, మీడియా దృష్టినాకర్శించడం వరకు సఫలీకృతమైన పికె జనాదరణ పొందేనా? ఎన్నో రాజకీయ ఆటుపోట్లనెదుర్కొని రాటుదేలిన బీహార్ ఓటర్ మనసు దోచుకోగలరా? రెండు బలమైన రాజకీయ కూటములు ఎన్‌డిఎ, మహాఘట్‌బంధన్‌ల పోటీని తట్టుకొని బీహార్‌లో ఆయన నెగ్గుకురాగలరా? ఇవీ అత్యధికుల మెదళ్లను తొలుస్తున్న ప్రశ్నలు. అది బీహార్ కనుక ఆసక్తి దేశవ్యాప్తంగా ఉండటం సహజం!రాజకీయాలను తెరవెనుక నడిపించే వ్యూహకర్తలు ప్రత్యక్షంగా ప్రజాక్షేత్రంలోకి దిగడంతో త్వరలో జరిగే బీహార్ శాసనసభ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. భారత రాజకీయాల్లో ఎన్నికల వ్యూహకర్తగా దేశంలో సుపరిచితుడైన ప్రశాంత్ కిశోర్ (పికె) ఇప్పుడు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జన్‌సురాజ్ పార్టీ (జెఎస్‌పి) రూపంలో తన రాజకీయ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బలమైన కూటములుగా ఉన్న అధికార బీహార్, జెడి(యు) పార్టీతో కూడిన ఎన్‌డిఎ, ప్రతిపక్ష కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలతో కూడిన మహాఘట్‌బంధన్ బీహార్‌లో పోటాపోటీగా తలపడుతుంటే మూడో శక్తిగా జెఎస్‌పి రంగంలోకి దిగుతోంది. విడివిడిగా కూటములుగా బీహార్ సుదీర్ఘ గమనంలో తలపండిన పార్టీల రాజకీయాల ముందు..పార్టీగా ఆవిర్భవించి సంవత్సరం కూడా పూర్తి చేసుకోని జెఎస్‌పికి ఏమేరకు ప్రజాదరణ లభిస్తుందో రానున్న శాసనసభ ఎన్నికల్లో తేలిపోతుంది. బీహార్‌లో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక తదేక సవరణ (ఎస్‌ఐఆర్) ప్రక్రియ పెద్ద వివాదాన్నే రేపుతోంది. సుమారు 60 నుంచి 70 లక్షల ఓట్ల (చనిపోయిన, వలసపోయిన, బహుళ ఓట్లున్న వారి) వివాదమిది! పాలకులకు అనుకూలంగా లక్షలాది ఓట్లను తొలగిస్తున్నారనే ఆరోపణలతో, ఈ ప్రక్రియను ఇలాగే కొనసాగిస్తే ఎన్నికల్ని బహిష్కరిస్తామని కూడా ఆర్‌జెడి బెదిరించే స్థితి తలెత్తింది. ఎన్నికల సంఘం మాత్రం తనపని తాను చేసుకుపోతోంది. దీని ప్రభావం ఎన్నికలు, ఫలితాలపైన ఎలా ఉంటుందో చూడాలి.దేశంలో ఎన్నికల వ్యూహకర్తగా విజయవంతమైన ట్రాక్ రికార్డు ఉన్న పికె, స్వయంగా తానే ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగేందుకు సొంత రాష్ట్రం బీహార్‌ను ప్రయోగాత్మకంగా ఎంచుకున్నారు. భారత్‌లో నరేంద్ర మోడీ, ప్రశాంత్ కిశోర్ ఇద్దరి పేర్లు ఒకేమారు సంచలనం అయ్యాయి. దీర్ఘకాలికంగా గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ జాతీయ రాజకీయాల్లో వచ్చేందుకు పికె వ్యూహాలు కూడా కొంత తోడ్పడ్డాయి. 2012లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు, 2014 లోక్‌సభ ఎన్నికలకు బిజెపి వ్యూహకర్తగా పనిచేసిన పికె అనంతరం ఆ పార్టీతో వచ్చిన విభేదాలతో కాంగ్రెస్‌తోపాటు వివిధ పార్టీలకు వేర్వేరు రాష్ట్రాల్లో వ్యూహ సేవలందించారు.తర్వాతి దశలో కాంగ్రెస్ తరఫున రాజకీయ ప్రవేశం చేయాలనుకున్నా అనుకున్నది అనుకున్నట్టు కుదరక ముందడుగు పడలేదు. ఈక్రమంలో పికె జెడి(యు)లో చేరి నెంబరు 2గా ఎదిగినా ఆయన అదృష్టం కిక్ కాలేదు. ఈ నేపథ్యంలో రాజకీయ అరంగ్రేటంపై పట్టువదలని పికె 2024 అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి రోజున జన్‌సురాజ్‌ను ఏర్పరిచారు. పార్టీ స్థాపించిన నెలరోజుల వ్యవధిలో బీహార్‌లో జరిగిన నాలుగు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తే, వారి పార్టీ మూడు చోట్ల 3వ స్థానానికి, మరో చోట 4వ స్థానానికి పరిమితమయ్యింది. బీహార్ ఉపఎన్నికల్లో బొప్పిగట్టించుకున్న పికె త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు జన్‌సురాజ్‌ను సర్వ అస్త్రాలతో బరిలోకి దింపుతున్నారు. కానీ, బలమైన ఎన్‌డిఎ, మహాఘట్‌బంధన్ కూటములతో తలపడడం అంత తేలిక వ్యవహారం కాదని క్షేత్రస్థాయి పరిస్థితులు చెబుతున్నాయి.బిజెపితో పాటు దేశంలోని పలు రాజకీయ పార్టీలకు కూడా వ్యూహకర్తగా పనిచేసి వారికి విజయాలు అందించిన పికె బీహార్ ఎన్నికల్లో తనకోసం పాచికలు వేస్తున్నారు. బిజెపి, కాంగ్రెస్ జాతీయ పార్టీలు బీహార్‌లో జెడి(యు), ఆర్‌జెడిలతో కలిసి రాష్ట్రాన్ని వెనుకబాటుకు గురిచేశాయని ప్రచారం చేస్తున్న పికె బృందం రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రలతో ప్రజలకు చేరువయే యత్నం చేస్తోంది. మీడియాలో, బయట పికె చర్చనీయాంశమయ్యారు. పట్టణాల్లో జన్‌సురాజ్‌కు కొంత ప్రజాదరణ లభిస్తోంది. రాష్ట్రంలోని విద్యావేత్తల్లో, యువతలో కూడా పార్టీపై కొంత సానుకూలత కనిపిస్తోంది. అయితే ఆయా వర్గాల సానుకూలతంతా జన్‌సురాజ్‌కు ఓట్లుగా మారుతుందా అన్నదొక కోటి రూకల ప్రశ్న.నరేంద్ర మోడీ ప్రధాని పగ్గాలు చేపట్టేందుకు తోడ్పడిన బిజెపి హిందుత్వ సైద్ధాంతికతకు పికె వ్యూహాలు కూడా దోహదపడ్డాయి. ఇటువంటి భావోద్వేగాలు బీహార్‌లో పికెకు కలిసిరాకపోవచ్చు. సెక్యులర్ పార్టీగా బరిలోకి దిగుతున్న జన్‌సురాజ్ మత అంశాల కంటే బీహార్ ఆత్మగౌరవానికి, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యతిస్తూ ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తోంది. దీన్ని రాష్ట్ర ప్రజలు ఏ మేరకు ఆదరిస్తారో చూడాలి. 'మోడీ ఘనత', 'ప్రపంచ పటంలో సూపర్ పవర్‌గా ఎదుగుతున్న భారత్' వంటి బిజెపి/ఎన్‌డిఎ నినాదాలను స్థానికత, 'బీహార్ ప్రైడ్' వంటి అంశాలతో తిప్పికొట్టే వ్యూహాలు పికె రచిస్తున్నారు. మరోవైపు 'బీహార్ బద్లావ్' (బీహార్‌ని మార్చండి) పేరుతో జన్‌సురాజ్ ప్రజల వద్దకు వెళ్లడం ఆ పార్టీకి సానుకూలంగా ఉంది.

# గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

హైదరాబాద్, గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. పశుసంవర్థక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు తనిఖీలు చేశారు. తొలుత ఈ కుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి అధికారులు, దళారులు కుమ్మక్కయి నిధులు స్వాహా చేసినట్లు- ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ ముఠా స్వాహా చేసింది. ఈ నిధుల్ని బినామీ ఖాతాల్లోకి మళ్లించి అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు- ఏసీబీ, ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకులు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు-చేసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ తన దర్యాప్తులో గుర్తించింది.గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు- సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు- ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు- ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో అప్పటి పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హస్తమూ ఉందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

# నాలుగు రోజులపాటు పెట్టుబడులే లక్ష్యంగా చర్చలు

అమరావతి,పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. మంత్రులు నారా లోకేష్ , పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు- అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ-, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు- అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు. మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టు-బడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టు-బడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు- సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ-, ఏఐ, ఫినటెక్, మారి-టైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు- సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టు-వాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది. మొత్తం పర్యటనలో సింగపూర్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు- సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్ కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు సింగపూర్ లోని తెలుగు ప్రజలు చూపిన అత్మీయతకు, ప్రేమాభిమానాలకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెంటనే బయల్దేరి రాత్రికే విజయవాడ చేరుకోనున్నారు.

# సింధు జలాల నిలిపివేత యదాతథం

న్యూఢిల్లీ,పాకిస్థాన్‌కు సింధుజలాల నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి వెనకడుగు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ విధించిన ఆంక్షల్లో భాగంగా నిలిపివేసిన సింధూ నదీ జలాల ఒప్పందంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జలాల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టు-గా నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన పునరుద్ఘాటించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు. నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం అని జైశంకర్ చెప్పారు. అప్పటి నెహ్రూ ప్రభుత్వం శాంతి కోసం కాకుండా బుజ్జగింపు విధానాలతో సింధూ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారని తప్పుపట్టారు. మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది ఇవాళ గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ చెప్పారు. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ ద్వారా పాకిస్థాన్‌పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం లేకున్నా లష్కరే తొయిబా ప్రాక్సీ ది రిసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)పై ఆంక్షలు విధించేందుకు యూఎన్‌ను ఒప్పించగలిగిందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తనపనేనంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకోవడాన్ని మంత్రి గుర్తు చేశారు.

# ఓటీటీల ద్వారా అశ్లీలతను సహించేది లేదు

న్యూఢిల్లీ,ఓటీటీ వేదికల్లో విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న అభ్యంతరకర వీడియోలను కట్టడి చేయడానికి కేంద్రం సమాయత్తమైంది. ఇది విచ్చలవిడిని అడ్డుకునే చర్యగా పేర్కొంది. అశ్లీలతను ప్రసారం చేయకుండా నిరోధించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు చేపడుతోంది. అశ్లీలత, అనైతికత, హింసను ప్రోత్సహించే కంటెంట్‌ను ప్రసారం చేసే పలు ఓటీటీ వేదికలపై కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవల 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధించగా.. ఇప్పటివరకు 43 ఓటీటీ- వేదికలను బ్లాక్ చేసినట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ సహాయమంత్రి డా.ఎల్.మురుగన్ లోక్‌సభకు వెల్లడించారు. అశ్లీలత, హింస, సాంస్కృతిక అంశాలపై సున్నితమైన కంటెంట్‌ను నియంత్రించేందుకు చట్టపరమైన, నైతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టిన చర్యల్లో భాగంగానే 43 ఓటీటీ- ప్లాట్‌ఫారంలను నిషేధించినట్టు- పేర్కొన్నారు. చట్టాలను ఉల్లంఘించేలా ప్రసారం చేస్తున్న 43 ఓటీ-టీలపై సంబంధిత మంత్రిత్వశాఖలతో సంప్రదింపుల అనంతరం నిషేధం విధించినట్టు- తెలిపారు. ఓటీ-టీ- యాప్‌లు, సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కంటె-ంట్‌పై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఓటీటీ- వేదికలు చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను ప్రసారం చేయరాదని తెలిపారు. ప్రసారం చేసే కంటెంట్‌ను వయస్సు ఆధారంగా వర్గీకరించాలని సూచించిందని మంత్రి.. ఇది ఐటీ- చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారమే జరగాల్సి ఉంటుందన్నారు. పిల్లల వయస్సుకు తగిన రీతిలో ఉన్న కంటెంట్‌ను నియంత్రణ చేయడం కోసం తగిన రక్షణ చర్యలు, యాక్సెస్ నియంత్రణ చర్యలను అమలు చేయాలని ఆయా వేదికలకు సూచించారు.

# రైతుల విషయంలో రాజకీయాలు ఎందుకు

హైదరాబాద్, రైతుల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని ఎన్నిసార్లు తాను విన్నవించినా.. బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు వైఖరి మారడం లేదని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి రాష్ట్ర రైతాంగం యూరియా కోసం క్షేత్రస్థాయిలో తిప్పలు పడుతుంటే చేయని గొప్పలు చేసినట్లుగా చెప్పుకొంటున్నారని, అది వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా భాజపా నేతలు మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడ తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రామచంద్రరావుకు, భాజపాకి తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. ఇది తెలియ కుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని భాజపా నాయకులకు హితవు పలికారు. ఇప్పటికే ఎన్నో సార్లు క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటు-న్న ఇబ్బందులు, ఇతర లెక్కలతో సహా కేంద్ర రసాయన ఎరువులశాఖ మంత్రి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి, సహాయ మంత్రికి లేఖలు రాశామని.. తాజాగా రామచంద్రరావుకూ కూడా లేఖ రాసినట్టు- తుమ్మల పేర్కొన్నారు. పంటల కాలాలు, ఎరువుల కేటాయింపు, సరఫరాలపై బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలని సూచన చేశారు. బీజేపీ నేతలు చేస్తున్న రాజీనామా సవాళ్లు రాజకీయల కోసం కాకుండా ఎరువుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి వాడాలని హితవు పలికారు. తమ ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ కోసం కేటాయించిన ఎరువుల గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతుందని మంత్రి తుమ్మలనాగేశ్వర్ రావు తెలిపారు. కానీ రాష్ట్ర బీజేపీ నాయకులు మాత్రం అరిగిపోయిన గ్రామ ఫోన్ లాగా పదే.. పదే.. 2024-25 యాసంగి గురించి మాట్లాడటం వారి అవివేకానికి అద్దం పడుతుందని విమర్శించారు. కేంద్రం స్వయంగా చేసిన యూరియా రాష్ట్రంలో పక్కదారి పట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆరోపించారు. బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నదని నిరూపిస్తే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజీనామా చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు.

## జడ్చర్ల బైపాస్‌కు గడ్కరీ ఓకే

మహబూబ్ నగర్, జడ్చర్ల బైపాస్ రోడ్డు గురించి కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, ఎంపి డికె అరుణ కలిశారు.ఎంపి డికె అరుణతో కలిసి జడ్చర్ల బైపాస్ రోడ్డు ఆవశ్యకతను కేంద్ర మంత్రికి ఎమ్మెల్యేలు, ఎంపి వివరించారు. జడ్చర్ల బై పాస్ రోడ్డు మంజూరు చేస్తామని, దీనికి సంబంధించిన డిపిఆర్ ను స్టడీ చేసిన అనంతరం బడ్జెట్ లో రోడ్డుకు నిధులు కేటాయిస్తామని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.

# బీజేపీ ఆర్ఎస్ఎస్ మధ్య గ్యాప్.. కారణం ఎవరు? రాబోయే రోజుల్లో జరిగేది ఇదేనా.?



న్యూఢిల్లీ, బీజేపీ.. దేశంలో తిరుగులేని రాజకీయ శక్తి! అయితే.. ఆ పార్టీని ఈ స్థాయికి తెచ్చి.. ముందుకు నడిపిస్తున్న చోదకశక్తి మాత్రం ఆర్ఎస్ఎస్ అనేది అందరికీ తెలుసు. ఇన్నాళ్లూ వెనకుండి బీజేపీని ముందుకు నడిపించిన ఆర్ఎస్ఎస్.. ఇకపై పార్టీలో సెకండ్ రోల్ పోషించేందుకు సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల నియామకాలే కాదు.. కేంద్రంలోనూ తన ముద్ర ఉండేలా చూసుకుంటోందనే చర్చ జరుగుతోంది. అసలు.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలేంటి? ఇన్నాళ్లూ లేనిది.. పార్టీపై సంఘ్ ముద్ర ఇంత స్పష్టంగా ఎందుకు కనిపిస్తోంది?

**బీజేపీలో ఆర్ఎస్ఎస్ ప్రభావంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ**

భారతీయ జనతా పార్టీలో.. ఈ మధ్యకాలంలో కనిపిస్తున్న సంస్కరణలు, ఆర్ఎస్ఎస్ ప్రభావం గురించి.. రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. బీజేపీలో కొత్త నాయకత్వ నియామకాలు, సంస్థాగత మార్పులు జరుగుతున్న తరుణంగా.. ఆర్ఎస్ఎస్ రోల్.. మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఈ తరుణంలో.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మధ్య సంబంధాల్లోని ఒడిదొడుకులు, మారుతున్న పొలిటికల్ డైనమిక్స్.. ఇప్పుడు ఇంట్రస్టింగ్‌గా మారాయ్. రాజకీయ లక్ష్యాలు, భావజాల సమన్వయం కోసం..రెండు సంస్థలు కలిసి పనిచేస్తున్నప్పటికీ.. అంతర్గతంగా కొంత ఉద్రిక్తతలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితులు..భవిష్యత్తులో బీజేపీ రాజకీయ వ్యూహాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయనేదే ఇప్పుడు బిగ్ క్వశ్చన్.

**బీజేపీ, ఆర్ఎస్ఎస్ మధ్య గందరగోళ పరిణామాలు**

కేంద్రంలో.. బీజేపీ వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఈసారి ఏర్పడిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎక్కువగా మిత్రపక్షాలపైనే ఆధారపడి ఉంది. అయితే.. పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు సిద్ధమవుతున్న తరుణంలో.. బీజేపీ,ఆర్ఎస్ఎస్ మధ్య నెలకొన్న పరిణామాలు కొంత గందరగోళంగా ఉన్నాయనే చర్చ జరుగుతోంది. ఇప్పుడు.. పార్టీలో ఆర్ఎస్ఎస్ ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది. బీజేపీ ఇటీవలే ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో.. పార్టీలో యువనాయకులకు అవకాశాలు కల్పించడం, సంస్థాగత నిర్మాణంలో మార్పులు చేయడం లాంటివి ఉన్నాయి. ఈ సంస్కరణల వెనుక.. ఆర్ఎస్ఎస్ సలహాలు, డైరెక్షన్ ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 2024 జనరల్ ఎలక్షన్స్ తర్వాత.. బీజేపీని పనితీరుని సమీక్షించిన ఆర్ఎస్ఎస్.. పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంగా.. కొన్ని కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

**ఇప్పటికే బీజేపీ నేషనల్ ప్రెసిడెంట్ ఎన్నికపై నో క్లారిటీ**

బీజేపీలో గతేడాది డిసెంబర్‌లో ఈ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ మొదలైంది. 36 స్టేట్ యూనిట్లలో.. 28 చోట్ల ఎన్నికలు ముగిశాయి. బీజేపీ రాజ్యాంగం ప్రకారం.. పార్టీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు అవసరమైన ఓటర్ల కోరం కోసం కనీసం 19 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు ముగిసి ఉండాలి. దానిప్రకారం.. ఇప్పుడు జేపీ నడ్డా స్థానంలో కొత్త పార్టీ చీఫ్‌ని ఎన్నుకునేందుకు అడుగు ముందుకు వేయొచ్చన్నమాట. కానీ.. ఇప్పటికీ బీజేపీ నేషనల్ ప్రెసిడెంట్ ఎన్నికపై క్లారిటీ లేదు. ఎవరిని ఆ పదవికి ఎన్నుకోవాలనే దానిపై.. ఏకాభిప్రాయం కూడా రాలేదు. అదేవిధంగా.. ఉత్తరప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, జార?ండ్, ఢిల్లీ, హర్యానా లాంటి రాష్ట్రాలకు అధ్యక్షులను ఇంకా నియమించలేదు. పంజాబ్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్‌ని నియమించారు.

**రాష్ట్ర పార్టీ నేతల ఎంపిక నియామకంలో సంఘ్‌దే కీలకపాత్ర!**

మణిపూర్‌లో ఈ విషయంలో కొంత సందిగ్ధత నెలకొంది. 2014లో.. అమిత్ షా రెండు నెలల్లోనే అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. జేపీ నడ్డా 2019 జూన్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. వీళ్లిద్దరూ.. రాష్ట్ర అధ్యక్షుల్ని నియమించడంలో వేగంగా నిర్ణయాలు తీసుకున్నారు. కానీ.. ఈసారి అలా జరగట్లేదు. కీలకమైన రాష్ట్ర పార్టీ నాయకుల ఎంపిక, నియామకంలో.. సంఘ్‌దే కీలకపాత్ర ఉందనే విషయం అర్థమవుతోంది. ఇదంతా.. ఓ డిజైన్ ప్రకారం జరుగుతున్నట్లు కనిపిస్తోంది. దీనిని వ్యూహాత్మక పునర్నిర్మాణంగానూ పిలుస్తున్నారు. అయితే.. బీజేపీ కొంత దారి తప్పుతున్నప్పుడు.. దానిని సరైన మార్గంలో నడిపించేందుకు.. ఆర్ఎస్ఎస్ ఎంట్రీ ఇస్తుందని.. పార్టీపై సంఘ్ ప్రభావం పెరుగుతుందనే చర్చ కూడా ఉంది. ఇప్పుడు.. బీజేపీలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే కూడా అదే అనిపిస్తోంది.

**సంఘ్ పరివార్‌లో సహజంగా ఎదిగిన నాయకులకే ప్రాధాన్యత**

28 రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షుల నియామకాల్లో.. ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థల నెట్వర్క్‌తో ఉన్న లింకులే.. కీలకపాత్ర పోషిస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో పార్టీ నేతలని సంప్రదించి.. చాలా చోట్ల వారి సిఫారసులను ఆమోదించినట్లు తెలుస్తోంది. సంఘ్ పరివార్‌లో సహజంగా ఎదిగిన నాయకులకే ప్రాధాన్యత ఇచ్చింది. ఎన్నికల వ్యూహాన్ని మాత్రమే కాకుండా సైద్ధాంతికపరమైన భావజాలం, అట్టడుగు స్థాయి సమీకరణని అర్థం చేసుకున్నవారినే ఆర్ఎస్ఎస్ కోరుకున్నట్లు స్పష్టమవుతోంది. బీజేపీకి పునాది లేని, ప్రయోగాలు చేయాలనుకునే రాష్ట్రాలను మాత్రమే సంఘ్ మినహాయించింది. బిజినెస్‌మేన్ నుంచి పొలిటీషియన్‌గా ఎదిగిన రాజీవ్ చంద్రశేఖర్‌ని కేరళ బీజేపీ అధ్యక్షుడిగా నియమించగా.. తమిళనాడులో.. అన్నాడీఎంకే నుంచి ఫిరాయించిన నైనార్ నాగేంద్రన్‌కి అధ్యక్ష పదవి కట్టబెట్టారు. అయితే.. తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులుగా మాత్రం రాజకీయంగా అనుభవజ్ఞులు, సంఘ్ విధేయులైన.. రామచందర్ రావు, పీవీఎన్ మాధవ్‌కు మాత్రమే.. సంఘ్ ప్రాధాన్యత ఇచ్చింది. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగానే.. సైద్ధాంతిక శక్తుల తరాన్ని పెంపొందించడమే లక్ష్యం అని సంఘ్ వర్గాలు చెబుతున్నాయ్. పార్టీని మోడీ తర్వాతి యుగంలోకి నడిపించగల.. ఆకరజరుగుతున్న పరిణామాలు, బీజేపీ తీసుకుంటున్న నిర్ణయాలు చూస్తుంటే.. పార్టీ విధానాల్లో ఆర్ఎస్ఎస్ పాత్ర బలంగా ఉందనే విషయం అర్థమవుతోంది. అనేక కీలక నిర్ణయాల్లో సంఘ్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. కొన్ని రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు, ఇంకొన్ని రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులు, కీలక నేతల ఎంపికలో సంఘ్ ప్రభావం క్లియర్‌గా తెలుస్తోంది. ఆర్ఎస్ఎస్‌లో లోతైన మూలాలున్న నాయకులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. మరి.. పార్టీలో సంఘ్ పాత్రపై బీజేపీలో జరుగుతున్న చర్చేంటి? ఇది.. బీజేపీ భవిష్యత్‌ని ఎలా నిర్ణయించబోతోంది?

**బీజేపీకి సైద్ధాంతికపరమైన మార్గదర్శిగా ఆర్ఎస్ఎస్**

బీజేపీ వ్యవహారాల్లో ఆర్ఎస్ఎస్ జోక్యం చేసుకోవడం ఇప్పుడేం కొత్త కాదు. సంఘ్ ఎప్పటి నుంచో కాషాయ పార్టీకి భావజాలం, సైద్ధాంతికపరమైన మార్గదర్శిగా వ్యవహరిస్తోంది. అయితే.. ఈ మధ్యకాలంలో పార్టీ నిర్ణయాల్లో ఆర్ఎస్ఎస్ ప్రత్యక్ష పాత్ర ఎక్కువైందనే చర్చ జరుగుతోంది. కొత్త స్టేట్ ప్రెసిడెంట్‌ల నియామకం, కీలక స్థానాల్లో సంఘ్ సానుకూల వ్యక్తుల నియామకం లాంటివన్నీ.. సంఘ్ ఇంపాక్ట్ పెరిగిందనడానికి సూచనలుగా కనిపిస్తున్నాయ్. అయితే.. ఆర్ఎస్ఎస్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు.. పార్టీలోని కొందరు సీనియర్ బీజేపీ నాయకులకు అసంతృప్తిని కలిగించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం.. బీజేపీ-ఆర్ఎస్ఎస్ సంబంధాల్లో నెలకొన్న ఉద్రిక్తతలకు అనేక కారణాలున్నాయ్. మొదటిది.. గత ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో పార్టీ విజయం సాధించలేకపోయింది. దాంతో.. ఆర్ఎస్ఎస్ పార్టీ వ్యూహాలపై రివ్యూ చేసింది. రెండోది.. కొందరు బీజేపీ నేతలు సంఘ్ జోక్యాన్ని అతిగా భావిస్తున్నారు. ఇది.. వారి స్వతంత్ర నిర్ణయాధికారాన్ని పరిమితం చేస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాంతో.. ఆర్ఎస్ఎస్, బీజేపీ మధ్య అంతర్గతంగా ఉద్రిక్తతలు పెరిగాయనే చర్చ జరుగుతోంది.

**బీజేపీకి బలమైన ఎన్నికల యంత్రాంగంగా సంఘ్!**

ఆర్ఎస్ఎస్.. బీజేపీకి ఓ బలమైన ఎన్నికల యంత్రాంగంగా పనిచేస్తుందని చాలా మంది నమ్ముతారు. క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించడం, ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడం లాంటి విషయాల్లో ఆర్ఎస్ఎస్ మద్దతు.. బీజేపీకి చాలా కీలకమని చెబుతుంటారు. బీజేపీ దాని ప్రధాన సూత్రాల నుంచి తప్పుకోకుండా చూసుకునేందుకే.. ఆర్ఎస్ఎస్ ఎంట్రీ ఇచ్చిందనే చర్చ కూడా జరుగుతోంది. అయితే.. కొందరు నేతలు మాత్రం సంఘ్ జోక్యాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఆర్ఎస్ఎస్ జోక్యం.. బీజేపీని కేవలం దాని సిద్ధాంతాలకు మాత్రమే పరిమితం చేస్తుందని.. విస్తృత ప్రజానీకంలోకి వెళ్లకుండా అడ్డుకుంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంఘ్ ప్రభావం పెరగడం వల్ల పార్టీ స్వయంప్రతిపత్తిని కోల్పోతుందని.. ఇది ప్రజాస్వామ్య విలువలకు మంచిది కాదని కొందరు విమర్శిస్తున్నారు. అన్ని నిర్ణయాలు.. ఆర్ఎస్ఎస్ తీసేసుకుంటే.. పార్టీలోని నాయకుల పాత్ర, వారి అభిప్రాయాలు పరిమితం అవుతాయనే వాదన కూడా వినిపిస్తున్నాయ్.

# భవిష్యత్ సోలార్ విద్యుత్‌దే !



హైదరాబాద్,ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాలను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ -వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది.

# సునామీ హెచ్చరికల జారీ

మాస్కో,రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంపనాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు. ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశారు. అమెరికా, ఫిలిపీన్స్, ఈక్విడార్ లకు సునామి హెచ్చరికలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను ధృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్- కామ్చాట్స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు- వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు- జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకంపనలకు సంబంధించిన తీవ్రతను తెలిపే వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే. సునామీ హెచ్చరిక సైరన్లు మోగడంతో భయాందోళనకు గురైన ప్రజలు నివాస ప్రాంతాలను వీడుతున్నారు. స్థానిక గవర్నర్ వాలెరీ లిమారెంకో ప్రకారం.. సునామీ మొదట రష్యాలోని కురిల్ దీవులలోని ప్రధాన స్థావరమైన సెవెరో-కురిల్స్క్ తీర ప్రాంతాన్ని తాకింది. ఇక్కడి ఓడరేవు మునిగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 2వేల మంది ప్రజలు నివసిస్తున్నారని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు- వెల్లడించింది. సఖాలిన్ ద్వీపంలోని నివాసితులను ఖాళీ చేస్తున్నామని, అత్యవసర సేవలు పూర్తిసామర్థంతో పనిచేస్తున్నాయని స్థానిక రష్యన్ అధికారి తెలిపారు. ఇక, సునామీ కారణంగా జపాన్‌లో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడుతున్నాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరూ సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది.

# తీరానికి కొట్టుకు వచ్చిన తిమింగలాలు

మాస్కో, సునామీ దెబ్బకు భారీ తిమింగలాలు తీరానికి కొట్టుకొచ్చి పడ్డాయి. రష్యా లో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా చుట్టుపక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకుపడ్డాయి. పసిఫిక్ సముద్రంలో పుట్టుకొచ్చిన సునామీ జపాన్‌ను కూడా తాకింది. సముద్రంలో కల్లోలం తీవ్రతకు నీటి మధ్యలో ఉండాల్సిన భారీ తిమింగలాలు తీరంలోకి విసిరేసినట్లు పడ్డాయి. జపాన్‌లోని చింబా తీరంలోని దృశ్యాలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఇప్పటికే రేడియేషన్ లీకేజీతో సమస్యాత్మకంగా మారిన ఫుకుషిమా డయిచీ అణుకేంద్రం నుంచి ఉద్యోగులను బయట సురక్షిత ప్రదేశాలకు తరలించారు. ఇప్పటికే జపాన్‌లోని పసిఫిక్ తీరంలో ఉన్న కొన్ని దీవులను సునామీ అలలు చేరుకొన్నాయి. టొకచాయ్ పోర్టులో 40 సెంటీమీటర్ల అలలు రాగా.. ఎరిమో పట్టణంలో 30 సెంటీమీటర్ల మేర అలలు వచ్చాయి. దీంతోపాటు- థోకు, కాంటో ప్రాంతాల్లో కూడా భారీ అలలు కనిపించాయి. హన్సంకిలో 30 సెంటీమీటర్ల ఎత్తున అలలు వచ్చినట్లు- ఎన్‌హెచ్‌కే పేర్కొంది. ఇషినోమొకి పోర్టులో 50 సెంటీ-మీటర్ల అలలు వచ్చాయి. ఇక తీర ప్రాంతాలకు సమీపంలో ఉన్న జపాన్ ఎయిర్ పోర్టులు కూడా సునామీ హెచ్చరికలతో అప్రమత్తమయ్యాయి. ఈశాన్య జపాన్‌లోని సెండాయ్ విమానాశ్రయాన్ని మూసివేశారు. ఈ ప్రాంతానికి వచ్చే విమానాలను దారి మరల్చారు. జపాన్ తీరంలో, 2011 మార్చిలో 9.0 తీవ్రతతో వచ్చిన శక్తిమంతమైన భూకంపం భారీ సునామీకి కారణమయ్యింది. ఆ సమయంలో సముద్ర అలలు 130 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఎగిశాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ విపత్తులో సుమారు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్లు- అంచనా. మరో 2500 మంది ఆచూకీ లేకుండా పోయింది. 1.20 లక్షల ఇళ్లు పూర్తిగా నాశనం కాగా, 2.7 లక్షల నివాసాలు దెబ్బతిన్నట్లు- అంతర్జాతీయ నివేదికలు అంచనా వేశాయి. ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంటు కూడా దెబ్బతింది. దీంతో ఆ కేంద్రం తీవ్రంగా దెబ్బతిని భారీగా రేడియేషన్ లీకైంది. దీంతో కొన్నేళ్లపాటు- ఈ ప్రదేశం మొత్తం కలుషితమైంది. దీనిని శుభ్రం చేయడానికి.. కలుషితమైన నీటిని శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేయడానికి సుదీర్ఘకాలం పట్టింది. మొత్తం జపాన్ వద్ద శుద్ధి చేసినట్లు- చెబుతున్న 1.34 మిలియన్ టన్నుల అణుజలాలు పోగుబడ్డాయి. వాటిని వివిధ దశల్లో శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఈ పక్రియ పూర్తికావడానికి 30 ఏళ్లు పడుతుందని అంచనా. ఈ అణుజలాల్లో ట్రీటియం, కార్బన్-14 మూలకాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరుగులు

విజయవాడ, కృష్ణమ్మ పరుగులు తీస్తోంది.. కృష్ణా బేసిన్ లోని అన్ని ప్రాజెక్టులు నిండిపోవడంతో.. ప్రకాశం బ్యారేజీ వైపు కృష్ణమ్మ పరుగులు తీస్తోంది .. అయితే, అంతకంతకు నీటి ప్రవాహం పెరుగుతుండడంతో.. అధికారులు అప్రమత్తం అయ్యారు.. ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం పెరుగుతోన్న నేపథ్యంలో.. మొత్తం 70 గేట్లను అధికారులు ఎత్తివేశారు.. అందులో 15 గేట్లను 2 అడుగుల మేర, మిగతా 55 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి సముద్రంలోకి నీటిని వదులుతున్నారు.. బ్యారేజీ నీటిమట్టం 12 అడుగులకు చేరగా.. ప్రమత్తమైన అధికారులు.. బ్యారేజీ కెపాసిటీ- 3.07 టీఎంసీలు దాటకుండా జాగ్రత్త పడుతున్నారు.. సముద్రంలోకి 60,875 క్యూసెక్కుల నీరు వెళ్తుండగా.. కృష్ణా తూర్పు కాలువకు 10,207 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ కాలువకు 5527 క్యూసెక్కుల నీరు.. గుంటూరు ఛానెల్ కు 200 క్యూసెక్కుల నీరు.. ఇలా మొత్తం ఇన్ ఎలో, ఔట్ ఎలో 72,909 క్యూసెక్కులుగా ఉంది..

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. ఆ ఇద్దరికీ సవాల్!



హైదరాబాద్, ఉప ఎన్నికకు సిద్ధమవుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం.. బీజేపీలో ఇద్దరు కీలక నేతలకు సవాలుగా పరిణమించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో జూబ్లీహిల్స్ సెగ్మెంట్ ఉన్నది. మరోవైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్ రామచందర్‌రావు ఎంపికైన తర్వాత వస్తున్న తొలి ఎన్నిక కూడా ఇదే.ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మృతితో ఉప ఎన్నికకు సిద్ధమవుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం.. బీజేపీలో ఇద్దరు కీలక నేతలకు సవాలుగా పరిణమించింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో జూబ్లీహిల్స్ సెగ్మెంట్ ఉన్నది. మరోవైపు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్ రామచందర్‌రావు ఎంపికైన తర్వాత వస్తున్న తొలి ఎన్నిక కూడా ఇదే. దీంతో ఇక్కడ గెలుపు ఈ ఇద్దరు నాయకులకు ప్రతిష్ఠాత్మకంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఈ స్థానం నుంచి ఒంటరిగానే పోటీ చేసేందుకు బీజేపీ సిద్ధమవుతున్నది. విజయం కోసం అస్త్రశస్త్రాలను సిద్ధం చేసే పనిలో నిమగ్నమైంది. గెలిచినా, గెలవకపోయినా ఆశావహులు ఎప్పుడూ ఉంటూనే ఉంటారు. బీజేపీ నుంచి కూడా కొందరు ముఖ్యులే ఈ స్థానంలో పోటీకి ఆసక్తి చూపుతున్నారు. నోటిఫికేషన్ వెలువడలేదు. కానీ.. ఆలోపే ఇక్కడ ప్రచార కార్యక్రమాలను బీజేపీ మొదలు పెట్టినట్టు కనిపిస్తున్నది. ప్రత్యేకించి ఈ సెగ్మెంట్‌లో అభివృద్ధి కార్యక్రమాలపై ఆ పార్టీ ఫోకస్ పెట్టడం ద్వారా ఇక్కడి పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నది. అసెంబ్లీలో తమ సంఖ్యను మరొకటి పెంచుకునేందుకు తాపత్రయ పడుతున్నది.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ప్రతిష్ఠాత్మకం!

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఒక్క స్థానంలో కూడా బీజేపీ ఎమ్మెల్యే లేకపోవడం గమనార్హం. ఈ అంశం కూడా కిషన్‌రెడ్డికి కీలకంగా మారిందని అంటున్నారు. మరోవైపు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్ రామచందర్ రావు ఇటీవలనే బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత వస్తున్న తొలి ఎన్నిక ఇదే కావడం విశేషం. ఇది రామచందర్ రావు పనితీరుకు తొలి పరీక్ష అవుతుందనే అభిప్రాయాలు ఉన్నాయి. ఆ స్థానం నుంచి పోటీకి ఎల్ దీపక్ రెడ్డి, కీర్తిరెడ్డి, కే మనోహర్, సినీ నటి మాధవీలత ప్రయత్నిస్తున్నారు. ఎవరిని బరిలోకి దింపితే విజయావకాశాలుంటాయనే దానిపైనే బీజేపీ నాయకత్వం కసరత్తు చేస్తోంది.

జూబ్లీహిల్స్ అసెంబ్లీలోనే అత్యధిక ఓటర్లు

సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో జూబ్లీహిల్స్ సెగ్మెంట్‌లోనే అత్యధిక ఓటర్లున్నారు. కొత్త ఓటర్లతో కలుపుకొని ఈ ఏడది జనవరిలో ఎన్నికల సంఘం విడుదల చేసిన జాబితా ప్రకారం ఓటర్ల సంఖ్య 3,89,954. 2,03,137 మంది పురుషులు, 1,86,793 మంది మహిళలు, 24 మంది థర్డ్ జెండర్ ఓటర్లున్నారు. మరో వైపు ముస్లిం ఓటర్ల సంఖ్య 1 లక్ష 30 వేల వరకు ఉంటుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈ స్థానం బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాగంటి గోపీనాథ్‌కు 80,549 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్‌కు 64,212 ఓట్లు వచ్చాయి. ఈ నియోజకవర్గంలోని ముస్లిం ఓటర్లు ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించనున్న నేపథ్యంలో బీజేపీలోని ఇద్దరు నేతలకు ఈ ఉప ఎన్నిక అగ్నిపరీక్షేనని విశ్లేషకులు అంటున్నారు.

# తెలంగాణ బీజేపీ ప్రక్షాళన దిశగా అడుగులు

హైదరాబాద్,తెలంగాణ బీజేపీలో సంప్రదాయంగా కొనసాగుతున్న పాత నేతల పెత్తనం పోగొట్టి ప్రక్షాళన చేయడం సాధ్యమేనా..? ఇప్పటికైనా పార్టీలో చేరుతున్న ముఖ్య నేతలతో కొత్త కమిటీలు వేస్తారా..? లేక ప్రస్తుతమున్న కమిటీలనే కొనసాగిస్తారా..? కనీసం కమిటీల్లోనైనా కొత్త నేతలకు అవకాశం ఇస్తారా..? లేక కొత్త నేతలు పనికి రారని పాత వారితోనే బండి నడిపిస్తారా? అసలు టీ బీజేపీలో నూతన అధ్యక్షుడు రామచంద్రరావు మార్క్ ఎలా ఉండబోతుంది..?

తెలంగాణ బీజేపీ ప్రక్షాళన దిశగా అడుగులు

తెలంగాణ బీజేపీలో ప్రక్షాళన దిశగా అడుగులు పడుతున్నాయంటున్నారు. ప్రస్తుతమున్న కార్యవర్గంలో కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయన్న టాక్ వినిపిస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో అతి త్వరలో నూతన కార్యవర్గం ఏర్పాటు కాబోతుందన్న ప్రచారం ఊపందుకుంటోంది. అందుకు రాష్ట్ర బీజేపీ పెద్దలు పెద్దఎత్తున కసరత్తు చేస్తున్నారంట. ఆ క్రమంలో కొత్త కార్యవర్గం కూర్పు ఎలా ఉండబోతుందా అన ఆ పార్టీ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

స్టేట్ చీఫ్‌ని ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావహులు

కొత్త కమిటీల ఏర్పాటు అంశం తెరపైకి రావడంతో ఆశావహులు స్టేట్ చీఫ్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. జిల్లా, రాష్ట్ర కమిటీలో స్థానం కోసం ఆశావహులు క్రమంగా పెరుగుతుండటంతో తమకు అవకాశం వస్తుందో..? లేదోననే ఉత్కంఠ నేతల్లో మొదలైంది. కనీసం కమిటీల్లో అయినా కొత్త నేతలకు అవకాశం కల్పిస్తారా..? లేక మొండిచేయి చూపుతారా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆ పార్టీకి విధేయుడిగా ఉన్న రామచంద్రరావుకు అధిష్టాన పెద్దలు పట్టం కట్టారు. మరి నూతనంగా ఏర్పాటు కాబోతున్న కమిటీల్లో ఎవరికి అవకాశం కల్పిస్తారన్నది ఆసక్తికరంగా మారింది..

కమిటీల్లో తమ మార్క్ చూపించుకున్న కిషన్, సంజయ్

అధ్యక్షుడిగా బండి సంజయ్ తప్పించిన అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పార్టీ పగ్గాలు అప్పగించారు. కిషన్ రెడ్డి వచ్చాక కమిటీలో పలు మార్పులు జరిగాయి. బండి సంజయ్ ముద్రపడిన పలువురిని తప్పించి కిషన్ రెడ్డి తన టీమ్‌ను ఏర్పాటు చేసుకున్నారనే ప్రచారం జోరుగా జరిగింది. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కమిటీల్లో తమ మార్క్ చూపించారని గతంలో చెప్పుకున్నారు. మరి ఈ కొత్త కార్యవర్గం అంశంలో రామచంద్రరావు తన మార్క్ చూపిస్తారా? లేదా..? అనేది సస్పెన్స్ గా మారింది. అయితే స్టేట్ చీఫ్‌గా పార్టీలోని పాత నేతకు అవకాశం ఇవ్వడంతో ఇప్పటికే రచ్చ పీక్ స్టేజీకి చేరుకుంది.

కొత్త వారికి అవకాశం కల్పించాలంటున్న నేతలు

కనీసం కమిటీలోనైనా కొత్త వారికి అవకాశం కల్పించాలని వలస నాయకులు ఆశిస్తున్నారు. పార్టీ బలోపేతం అవ్వాలన్నా, పార్టీలో చేరికలు పెరగాలన్నా కొత్త వారికి అవకాశం ఇవ్వాలని పలువురు చెబుతున్నారు. అంతేకాదు కొత్త



నేతలను బుజ్జగించేందుకయినా కమిటీల్లో చోటు కల్పిస్తారని పలువురు భావిస్తున్నారు. కానీ అందుకు భిన్నంగా రాష్ట్ర పార్టీ స్పష్టంగా పార్టీ పదవులు పాత వారికేననే ధోరణితో ఉందంట. పాత వారయితేనే పార్టీ మరింత బలోపేతమవుతుందని, చేరికలు సైతం పెరుగుతాయన్న అంచనాల్లో కమలం పార్టీ ఉన్నట్లు సమాచారం. కొత్త వారికి రాజకీయ పదవుల్లో మాత్రం అవకాశం కల్పించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

స్థానిక సంస్థల ఎన్నికలకు కసరత్తు చేస్తున్న కాషాయనేతలు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు కాషాయ పార్టీ ఇప్పటినుంచే వ్యూహాలకు పదును పెడుతోంది. అందుకు అనుగుణంగా కమిటీలను సిద్ధం చేయాలని ప్లాన్ చేస్తోంది. అంతేకాదు త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా పార్టీ కసరత్తును ముమ్మరం చేస్తోంది. ఇతర పార్టీల కంటే ఒకడుగు ముందంజలోనే ఉండాలని పట్టుదలతో ఉంది. అందుకు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలకు వర్క్ షాప్, శిక్షణ తరగతులతో దిశానిర్దేశం చేయాలని చూస్తోంది. అందులో భాగంగానే ఇటు కార్యవర్గాల కమిటీ నియామకం, అటు స్థానిక సంస్థల ఎన్నికలు ఉండటంతో ఆశావహులు నూతన అధ్యక్షుడిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారంట.

తక్కువ టైంలో కొత్త కమిటీ ఏర్పాటు సాధ్యమవుతుందా?

అధ్యక్షుడి ఎన్నికకు ముందు ఏ నేతను కలిస్తే ఏ నేతకు దూరమైపోతామోనని డైలమాలో ఉన్న పార్టీ శ్రేణులకు రామచంద్రరావుని ఫైనల్ చేయడంతో కాస్త ఉపశమనం లభించినట్లైందని అంటున్నారు. ఇక కొత్త కార్యవర్గం ఏర్పాటుపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇప్పటికే సిగ్నల్ ఇచ్చారు. పదవులకోసం నన్ను కలిసేందుకు ప్రయత్నం చేయకండి, ప్రజల్లోకి వెళ్ళండి, ప్రజాక్షేత్రంలో ఉండండి, పని చేయకుండా పదవులు సాధ్యం కాదంటూ స్పష్టం చేశారు. మరి స్థానికి సంస్థలు దగ్గర పడుతున్న నేపథ్యంలో.. ఇంత తక్కువ టైంలో కొత్త కమిటీ ఏర్పాటు సాధ్యమవుతుందా..? నేతలు సహకరిస్తారా..? లేక మరింత ఆలస్యమవుతుందా..? అన్న చర్చలు కమలం పార్టీలో జోరందుకుంటున్నాయి.

# గోల్కొండ కోటలో పకడ్బందీగా ఏర్పాట్లు



హైదరాబాద్, పంద్రాగస్ట్ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులు అర్పించనున్నారని, అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా తగిన భద్రత ఏర్పాట్లు-, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో జరిగే అధికారిక వేడుకల్లో భాగంగా రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టి పెట్టు-కొని అందుకు అవసరమైన అగ్నిమాపక భద్రతా సిబ్బంది, అగ్నిమాపక పరికరాలను అందుబాటు-లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖ అధికారులను ఆదేశించారు.దినోత్సవ వేడుకలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల గౌరవం మరియు వైభవాన్ని కాపాడటానికి ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# సిందూర్ పై చర్చ.. ఎటూతేలని రచ్చ!

న్యూఢిల్లీ,పహల్గాం ఉగ్రదాడి.. ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో జూలై 28,29 తేదీలలో రెండు రోజుల పాటు సుదీర్ఘ చర్చ జరిగింది. అయితే.. ఈ సుదీర్ఘ చర్చ వలన దేశానికి ఏమి జరిగింది? దేశం ముందున్న సందేహాలకు ఏ మేరకు సమాధానం లభించిది? అంటే మాత్రం సమాధానం చెప్పడం సాధ్యం కాదు. నిజానికి దేశ భద్రత, అంతర్జాతీయ దౌత్య సంబంధాలు, సైనిక చర్యల నియమావళితో పాటుగా అనేకానేక సున్నిత అంశాలతో ముడిపడిన విషయాల్లో అన్ని విషయాలు బయటకు చెప్పడం కుదిరే పని కాదు. విజ్ఞత, వివేచన ఉన్న అందరికీ ఇది తెలిసిన విషయమే. కాబట్టి.. ప్రభుత్వం చెప్పిందే జరిగిందని కానీ.. జరిగిందే ప్రభుత్వం చెప్పిందని కానీ అనుకోవలసిన అవసరం లేదని నిపుణుల అంటున్నారు. అలాగే.. ప్రతిపక్షం దేశ హితం కోరి విజ్ఞత, వివేచనతో పరిధులు తెలుసుకునే ప్రశ్నలు సంధించిందని కూడా అనుకోలేమని అంటున్నారు. నిజానికి.. రాజకీయ లక్ష్యాలు, రాజకీయ ప్రయోజనాలలే పరమార్ధంగా.. రాజకీయాల చుట్టూనే తిరిగిన చర్చను, రాజకీయ కోణంలోనే చూడవలసి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు.అందుకే.. రెండు రోజుల పాటు అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య, భారత్, పాక్ క్రికెట్ మ్యాచ్ అంత ఉత్కంఠభరితంగా సాగిన చర్చ దేశంలో రాజకీయ వేడిని పుట్టించింది. ఆ కారణంగానే పార్లమెంట్ చర్చ పై రాజకీయ వర్గాల్లో రాజకీయ చర్చ మరింత వేడిగా సాగుతోంది. పార్లమెంట్ లో జరిగిన చర్చను, ఆ సందర్భంగా అధికార విపక్షాలు వ్యవహరించిన తీరును బట్టి రాజకీయంగా ఎవరికి ప్లస్.. ఎవరికి మైనస్.. ఎవరికి ఏమిటి, అనే చర్చ రాజకీయ వర్గాల్లో ఎడతెగని జరుగుతోంది. నిజానికి.. ప్రతిపక్ష పార్టీలు, మరీ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, అంతకంటే ఎక్కువగా ఆ పార్టీ అగ్రనాయకుడు, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు గట్టి ప్రయత్నమే చేశారు. గట్టిగానే ప్రశ్నించారు. ముఖ్యంగా.. భారత్ పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ తన వల్లనే జరిగిందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదే పదే (మొత్తం 29 సార్లు) చెప్పుకున్నా, ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు? మోదీకి దమ్ముంటే.. పార్లమెంట్' నుంచి ట్రంప్ చెప్పింది అసత్యం.. ట్రంప్ అబద్ధాల కోరు అని మోదీ ప్రకటించాలని సవాల్ విసిరారు. అయితే.. చివర్లో చర్చలో జోక్యం చేసుకున్న ప్రధాని మోదీ.. ట్రంప్ పేరు ప్రస్తావించకుండా.. ఒక్క ట్రంప్ అని మాత్రమే కాదు ప్రపంచ దేశాల నాయకులలో ఏ ఒక్కరూ కూడా కాల్పుల విరమణ చేయమని కోరలేదనీ.. పాకిస్థాన్ కాళ్ళ బేరానికి వచ్చిన తర్వాతనే తాత్కాలికంగా కాల్పుల విరమణకు మన దేశం అంగీకరించిందని స్పష్టం హేశారు. నిజానికి.. ఆ ఒక్క విషయంలోనే కాదు.. పాకిస్థాన్ కూల్చివేసిన యుద్ధ విమానాల లెక్కలు చెప్పాలనీ, మోదీ ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం ( పొలిటికల్ విల్) లేక పోవడం వల్లనే ఆరు యుద్ధ విమానాలు కూలిపోయాయనీ.. ఇలా చాల కాలంగా వీధుల్లో వినిపిస్తున్న



సందేహాలనే రాహుల్ గాంధీ. కొంత గంభీంగా లోక్ సభలో లేవనెత్తారు. అయితే.. అధికార కూటమి, ముఖ్యంగా బీజేపీ, మరీ ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హెూం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహాల శాఖ మంత్రి జయ శంకర్, అలాగే చర్చలో పాల్గొన్న బీజేపీ సభ్యులు కాంగ్రెస్ పార్టీని పాకిస్థాన్ అనుకూల పార్టీగా చిత్రించే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ అనుకూలమనే నేరేటివ్ బలంగా వినిపించారు. పాక్ పుట్టుక మొదలు కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించిన పాక్ అనుకూల ధోరణి వివరిస్తూ .. కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తోందని దుయ్య బట్టారు. ఒక విధంగా చూస్తే, కాంగ్రెస్ పార్టీని పాకిస్థాన్ అనుకూల పార్టీగా చిత్రీకరించడంలో కాంగ్రెస్ పార్టీకి పాక్ పార్టీ ముద్రవేయడంలో బీజేపీ చాలా వరకు సక్సెస్ అయింది. ఈ ముద్రను తొలిగించుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి చాలా కాలం పడుతుందని, చాలా శ్రమ పడవలసి ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. నిజానికి కాంగ్రెస్ పార్టీని దేశ వ్యతిరేక పార్టీగా చిత్రీకరించడంలో బీజేపీ పాత్ర కంటే హస్తం పార్టీ స్వయంకృతం పాత్ర ఎక్కువని విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా.. పార్లమెంట్ లో ఆపరేషన్ సిందూర్ పై చర్చ ప్రారంభమయ్యే సమయంలో.. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కేంద్ర హెూం శాఖ మాజీ మంత్రి పి. చిదంబరం పహల్గాంలో దాడి చేసింది పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులే అని ఎలా చెపుతారు? దేశీయ ఉగ్రవాదులు కూడా కావచ్చును కదా అంటూ చేసిన వ్యాఖ్యలు, అదే విధంగా.. అంతర్జాతీయ దౌత్య బృందంలో కీలక భూమిక పోషించిన కాంగ్రెస్ ఎంపీలు శశి థరూర్, మనీష్ తివారీలకు చర్చలో పాల్గొనే అవకాశం ఇవ్వకుండా, వారిని వెలివేసినట్లు ప్రవర్తించడం, అందుకు ఆ ఇద్దరు భారత్ అనుకూల స్టాండ్ తీసుకోవడమే కారణమనే ప్రచారం జరగడంతోంది.

# పోలవరం నిర్వాసితుల పరిస్థితి దారుణం



ఏలూరు,ఉమ్మడి ఎపిలో పోలవరం మొదలయినా, రాష్ట్రం విడివడి 12 ఏళ్లు దాటినా పోలవం నేటికీ కలగానే మగిలింది. పాలకుల చిత్తశుద్ధి లోపం, అవినీతి, కాంట్రాక్ట్ సంస్థల మోసాల కారణంగా పోలవరం నిర్మాణ కాలం పెరుగుతూనే ఉంది. ఇప్పుడు 2027 నాటికి పూర్తి చేస్తామని ప్రస్తుతు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. జగన్ ఐదేళ్ల కాలంలో దానితో ఆడుకున్నారు. ఇకపోతే దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టు అనేక పార్టీలకు ఎన్నికల హామీగా ఉంటోంది. గత ప్రభుత్వం కూడా 2019 నాటికే ప్రాజెక్టు పూర్తి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పింది. కానీ దానికి తగ్గట్టుగా పనులు చేయలేకపోయింది. ఐదేళ్లు దాటిన వైసిపి ప్రభుత్వం కూడా హామీని నిలబెట్టుకోలేదు. 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లిస్తామని చెప్పినా నెరవేరలేదు. కానీ ఇప్పుడు దానిని మరో ఏడాదికి పొడిగించింది. ఓ దశలో ఎప్పటికిపూర్తవుతుందో అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పునరావాస ప్యాకేజీ పెద్ద సమస్యగా మారింది. వీరికి పరిహారం ఇస్తే ఖాళీ చేయడానికి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సిద్దంగా ఉన్నారు. ప్యాకేజీ ఇవ్వకుండా ఖాళీ చేయకూడదని ఎ.పి హైకోర్టు కూడా ఆదేశించింది. మొత్తంగా పోలవరం ప్రాజెక్టు వ్యవహారం పెద్ద ప్రహసనంగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపు కోవడానికి యత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానిని నిలదీసి, నిధులు రాబట్టడంలో విఫలమవుతోంది. బాధితులు మాత్రం నిలువు నీళ్లలో, ఇప్పుడు వరదల సమయంలో చీకట్లో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంగతి ఆ తర్వాత ప్రస్తుతం వరదల సమయంలో సహాయక చర్యలు చేపడదామనే ఆలోచన కూడా ప్రభుత్వాలకు రావడం లేదు. దీంతో కొద్దిపాటి వరదలకే ఊళ్లన్నీ జలమయమవుతున్నాయి. కాఫర్ డ్యామ్ మూసేశాక బ్యాక్ వాటర్ మూలంగా వంద గ్రామాలు జలదిగ్బంధంలో ఇరుక్కుంటున్నాయి. మాట తప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మూలంగా మన్యం వాసులు బాధితులుగా మిగిలారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు సహా అందరూ నానా ఇబ్బందులు పడుతున్నారు. సహజంగా జులై మధ్య నుంచి ఆగస్టు ఆఖరు వరకూ గోదావరికి ఉధృతంగా వరద తాకిడి ఉంటుంది. ఈసారి సీజన్ ప్రారంభంలోనే వరదల ప్రభావం కనిపిస్తోంది. ఇది రాబోయే నెల రోజుల పాటు మరింత తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. అదే జరిగితే నిర్వాసితులు అనేక అవస్థలు పడాల్సి వస్తుంది. గతంలో గోదావరికి పెద్ద వరదలన్నీ ఆగస్టులోనే వచ్చాయి. కాబట్టి వచ్చే నెల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అత్యంత కష్టకాలం. ఇప్పటికే అవకాశం ఉన్నవారంతా ఒడ్డుకు చేరారు. కానీ గిరిజనలకు మాత్రం కాలనీలు సిద్ధం చేయక, ప్యాకేజీ అందక వరదల్లోనే గడపాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పుడు వరదల్లో వారికి రవాణా సదుపాయాలు కూడా లేవు. నిత్యావసర సరుకులు కూడా అందుబాటులో ఉంచలేదు. గత ఏడాది ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఏర్పడిన సమస్యలపై ముంపు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో అధికారులు తప్పిదాన్ని అంగీకరించారు. ఈసారి కూడా గత ఏడాది అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నట్టు లేదు. ఉద్దేశ పూర్వకంగానే ఇలా వ్యవహరిస్తున్నారు. ఆహార పదార్థాలు, కిరోసిన్ వంటివి అందుబాటులో ఉంచడం మీద శ్రద్ధ పెట్టడంలేదు. ఇప్పటికైనా యంత్రాంగం కదలాలి. నిర్వాసితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలి. పడవలు ఏర్పాటు చేసి రవాణా సదుపాయం కల్పించాలి. వరద సహాయక చర్యలు సమగ్రంగా చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పునరావాస ప్యాకేజీ అమలుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. దానికి భిన్నంగా సాగితే పోలవరం నిర్వాసితుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం జాతీయ హోదా ఉన్న ప్రాజెక్టుని నిర్మాణ వ్యయంపై పరిమితులు విధించడం మానుకోవాలి. గత కొన్నేళ్లుగా వరద బాధలను, నిర్వాసితులను ఆదుకోవాల్సిన అవసరం గురించి మొత్తుకుంటున్నా పాలకులు మిన్నకున్నారు. చట్టాన్ని ప్రభుత్వమే యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం సర్వం వదిలిపోతున్న వారి జీవితాలతో ఆడుకుంటున్నట్టు కనిపిస్తోంది.

# నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ, నోట్ల కట్టల వ్యవహారం కేసు జస్టిస్ యశ్వంత్ వర్మను వెంటాడుతోంది. ఇక త్రిసభ్య విచారణ కమిటీ- ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు వర్మవిగా కమిటీ- తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.వర్మ తరపున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని.. రాజ్యాంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు చర్య తీసుకునే హక్కు చీఫ్ జస్టిస్‌కు ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మార్చి 14న జస్టిస్ యశ్వంత వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉ



న్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు. అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ.15 కోట్ల వరకు నగదు ఉంటు-ందని సమాచారం. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com